క్లుప్తంగా

ఓటరు జాబితా పక్కగా ఉండాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండలంలోని ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలని తహసీల్దార్ ముసాద్దీక్ అన్నారు. మంగళవారం చిలప్‌చెడ్ రైతువేదికలో ఆయన శిక్షకులు శివశంకర్, ప్రసన్నకుమార్ గౌడ్‌లతో కలసి బూత్ లెవల్ అధికారులకు ఎన్నికల శిక్షణపై అవగాహన కల్పించారు. మండలంలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మహేశ్‌కుమార్, ఆర్ఐ నాగరాజు, ఆయా గ్రామాల బీఎల్ఓ లు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి

అల్లాదుర్గం(మెదక్): మండల కేంద్రానికి మంజూరు చేసిన మహత్మ పూలే బీసీ గురుకుల పాఠశాలను అల్లాదుర్గంలోనే ఏర్పాటు చేయాలని నియోజకవర్గ సాధన కమిటీ, జేఏసీ నాయకులు మంగళవారం చిల్వెర గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు వినతిపత్రం అందజేశారు. ఈ గురుకుల పాఠశాలను వట్‌పల్లిలో ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని జేఏసీ సభ్యులు బ్రహ్మం, రాములు చెప్పారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, విచారణ చేస్తామన్నారని వారు తెలిపారు.

రోగులకు పండ్ల పంపిణీ



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న సభ్యులు

రామాయంపేట(మెదక్): బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మైనంపల్లి సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ సభ్యులు మంగళవారం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లింబాద్రి, ఎంఎస్ఎస్ఓ పట్టణ యూత్ అధ్యక్షుడు చింటూ, నాయకులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రం చిలప్‌చెడ్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మండల వీఆర్ఏలు మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం మండలాధ్యక్షుడు కిష్టయ్య, వీఆర్ఏలు నర్సింలు, బుజ్జమ్మ, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): పట్టణంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన వారిలో వీఆర్ఏల సంఘం మండల ప్రధాన కార్యదర్శి సైదయ్య, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన వారిలో మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు రవీందర్, ఉపాధ్యక్షుడు బాగయ్య, ప్రధాన కార్యదర్శి పి.సాయిలు, తదితరులున్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసిన వారిలో లక్ష్మణ్, శివరాజ్, శ్రీనివాస్, విజయ్, సుమలత, నరేశ్ తదితరులున్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



కిట్లను అందజేస్తున్న గడా ముత్యంరెడ్డి

తూప్రాన్: రాష్ట్ర ప్రభుత్వం గర్భిణులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో న్యూట్రిషన్ కిట్లను అందజేస్తుందని గడా ముత్యంరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్‌తో కలిసి అందజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్, వెంకటేశ్, భగవాన్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, సూపరింటెండెంట్ డాక్టర్ అమర్‌సింగ్, డాక్టర్ బాలనర్సయ్య, డాక్టర్ జోస్న్న, పద్మజ, హారతి, మౌనిక, గర్భిణులు పాల్గొన్నారు.

పట్టణంలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ

తూప్రాన్: పట్టణంలోని 1, 3, 6వ వార్డుల్లో కొనసాగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను మంగళవారం గడా ముత్యంరెడ్డి పర్యవేక్షించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. వర్షాలతో ప్రజలకు కలుగుతున్న ఇబ్బందులను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రవీందర్‌గౌడ్, కమిషనర్ మోహన్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కమిటీ నియామకం

మెదక్ మున్సిపాలిటీ: గౌడ అఫీషల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా అడ్‌హక్ కమిటీని మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్ బాబు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా కొండన్ సుభాష్, కో కన్వీనర్లుగా ఆరెళ్ళ జనార్దన్, వెంకటేశ్, జానకీరాం, శంకర్, మల్లేశం, కోఆర్డినేటర్లుగా డాక్టర్ పెంటాగౌడ్, జిల్లా రవాణా అధికారి శ్రీనివాస్, సభ్యులుగా సాయి, రామాగౌడ్‌ను ఎన్నుకున్నారు.

వ్యర్థాలతో కుళ్లిపోతున్న పంటలు

ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు



వ్యర్థాలతో పాడైపోయిన వరిపంట



కుళ్లిపోయిన పంటను చూపుతున్న రైతులు

శివ్వంపేట(నర్సాపూర్): లేర్ కోళ్ల ఫామ్ నుంచి వాటి వ్యర్థాలను ఇష్టరాజ్యంగా బయటకు వేయడంతో ఆ వ్యార్థాలు వర్షపు నీటి ద్వారా పొలాల్లో కలుస్తున్నాయి. దీంతో పంటలు కుళ్లిపోతున్నాయని రైతులు మంగళవారం ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని పోతులబోగూడ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సుగుణ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి సంబంధించిన లేర్ కోళ్ల ఫామ్ నుంచి బయటకు వస్తున్న వ్యర్థాలతో పంటలు కుళ్లిపోతున్నాయి. పాడైపోయిన గుడ్లతో పాటు కోళ్ల వ్యర్థాలను నిబంధనలకు విరుద్ధంగా బయటకు వదులుతున్నారని రైతులు ఆరోపించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వ్యర్థాలతో వరి పంటలు కుళ్లిపోవడం వల్ల ఆర్థికంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని సంబంధిత కోళ్ల ఫామ్ సిబ్బందికి చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. వ్యర్థాలతో పాటు తీవ్ర దుర్వాసన వస్తుండడంతో ఇబ్బందులు పడుతున్నామని, ఈగలు, దోమలు స్వైర విహారంతో రోగాల బారిన పడాల్సి వస్తుందన్నారు. ముఖ్యంగా వర్షాలను ఆసరాగా చేసుకొని ఫామ్ వ్యర్థాలు బయటకు వస్తున్నాయన్నారు. పంటలు సాగుచేసుకోలేక బీడు ఉంచుకోవాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. జిల్లా ఉన్నత అధికారులు స్పందించి, కోళ్ల వ్యర్థాలను బయటకు వదులుతున్న సంబంధిత ఫామ్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు.

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి



మత్స్యకారులకు ప్రొసీడింగ్ కాపీ అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట(మెదక్): మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పెద్దశంకరంపేట మండలంలోని జూకల్ గ్రామ నూతన మత్స్య సహకార సంఘం ప్రొసీడింగ్ కాపీని సభ్యులకు అందజేశారు. మత్స్యకారులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార శాఖ అధికారిణి రజిని, మండల రైతుబంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, సంఘం సభ్యులు బేస్త గంగారం, చిన్న రంగయ్య, వెంకయ్య, అంజయ్య, పెంటయ్య, అశోక్, గంగపుత్ర సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



శివ్వంపేట(నర్సాపూర్): నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో మంగళవారం నాటికి పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె 20వ రోజు చేరింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 20 రోజులు గడుస్తున్నా.. రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులను పట్టించుకోకపోవడం బాధకరమన్నారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు దేవలక్ష్మి, మల్లేశం, బత్తుల రాములు, రవి, గుడ్ల మల్లేశం, ఏసు, కుమార్ పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు హనుమాన్ ఆలయం నుంచి ముత్యాలమ్మ ఆలయం వరకు బోనాలను ఊరేగించి నిరసన తెలిపారు.

హెల్త్‌క్యాంప్‌కు స్పందన



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

నిజాంపేట(మెదక్): మండల కేంద్రం నిజాంపేటలో మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపుకు అపూర్వ స్పందన లభించింది. ఈ మేరకు మంగళవారం రేణుక ఫంక్షన్‌హాల్‌లో ఎమ్ఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో నిర్వహించిన హెల్త్ క్యాంపులో మండలం నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.. సీజన్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని నిజాంపేట మండల కేంద్రంలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని ట్రస్ట్ చైర్మన్ రోహిత్‌రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి, మండలంలో క్యాంపు ఏర్పాటు చేశారన్నారు. ఈ మెగా శిబిరంలో సుమారు 2,000 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో పరశురామ్, శ్రీకాంత్ సాగర్, పవన్, వెంకటేశ్‌గౌడ్, చిన్నశంకరంపేట మాజీ ఎంపీపీ ప్రభాకర్, గణేశ్, లింగస్వామి, భాస్కర్‌గౌడ్, రాజేశ్, అజయ్, నాగరాజు, మాంగ్యా నాయక్, సేనాపతి, కుమారసాగర్, జగన్ పాల్గొన్నారు.

బస్ రాకపోవడంతో విద్యార్థుల తిప్పలు



చెన్నాయిపల్లిలో ఆటో ఎక్కుతున్న విద్యార్థులు

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని వివిధ గ్రామాల నుంచి పాఠశాల విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బడిబస్ రాకపోవడంతో విద్యార్థులు ఆటోల్లో ప్రయాణించాల్సి వస్తోంది. ఆర్టీసీ అధికారులు స్పందించి వెంటనే బడిబస్‌ను నడిపించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు.

వసతి గృహంలో సమస్యల తిష్ట



నర్సాపూర్‌లోని బాలికల హాస్టల్‌లో పైకప్పును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

నర్సాపూర్: పట్టణంలోని ఎస్సీ బాలికల వసతిగృహంలో అనేక సమస్యలు ఉన్నాయని, భవనం శిథిలావస్థకు చేరిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ ఆరోపించారు. మంగళవారం ఆయన బాలికల వసతిగృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవనం శిథిలావస్థకు చేరడంతో పైకప్పు ఉరుస్తుందని అన్నారు. వసతిగృహంలో కనీస వసతులు లేవని, మరుగుదొడ్లు సరిపడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోయినా జిల్లా అధికారులైనా వసతి గృహాన్ని పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టి వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.

బగలాముఖీ ఆలయంలో విశేష పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలో కొలువైన బగలాముఖీ ఆలయంలో మంగళవారం పూజలు నిర్వహించారు. బగలాముఖీ ఉపాసకుడు, వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

పగిలిన మంజీరా పైప్‌లైన్



విరజిమ్ముతున్న నీరు

శివ్వంపేట(నర్సాపూర్): మంజీరా ప్రధాన పైప్‌లైన్ పగిలిపోవడంతో 47 గ్రామాలకు బుధవారం నీరు సరఫరా కాని పరిస్థితి నెలకొంది. తూప్రాన్ – నర్సాపూర్ ప్రధాన రహదారి చండి సబ్‌స్టేషన్ సమీపంలో మంగళవారం ప్రధాన పైప్‌లైన్ పగిలిపోవడంతో నీరు వృథాగా పోయింది. నర్సాపూర్ పీర్ల గుట్ట నుంచి దొంతిలో ఉన్న బీపీటీ ట్యాంకులోకి నీటి సరఫరా చేసే పెద్ద పైప్‌లైన్ కావడంతో మంజీరా నీటి సరఫరా సిబ్బందికి స్థానికులు సమాచారం ఇవ్వడంతో నీటి సరఫరా నిలిపివేశారు. ఓ వ్యక్తి జేసీబీతో తవ్వడం వల్ల పైప్‌లైన్ పగిలిపోయిందని మంజీరా నీటి సరఫరా డీఈ ప్రవీణ్ తెలిపారు.

సభ్యుల గైర్హాజరుపై గరంగరం

చర్యలు తీసుకోవాలని ఎంపీపీ భాగ్యలక్ష్మి డిమాండ్



మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

చిన్నశంకరంపేట(మెదక్): మండల సర్వసభ్య సమావేశానికి రాని సభ్యులపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అధికారులు, సర్పంచ్‌లు గైర్హాజరయ్యారు. సమావేశానికి హాజరుకాని అధికారులకు నోటీస్‌లు ఇవ్వనున్నట్లు ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ.. మండలంలో ఇప్పటికే అధిక వర్షపాతం నమోదైందన్నారు. ఈ నెల 30 వరకు రైతు బీమాకు నూతన పట్టాదారులు దరఖాస్తులు అందించాలని కోరారు. డ్రిప్ ఇరిగేషన్‌కు, పండ్ల తోటల పెంపకం కోసం అర్హులైన రైతులు దరఖాస్తులు అందించాలని కోరారు. మిషన్ భగీరథ అధికారి నిఖిల మాట్లాడుతూ.. తాగునీరును వడపోసిన నీటిని వేడి చేసుకొని తాగాలన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ.. క్లోరినేషన్ లేకుండానే నీటి సరఫరా జరుగుతుందన్నారు. వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్ మాట్లాడుతూ.. ప్రతీ రోజు క్లోరినేషన్ జరిగేలా సూచలను ఇవ్వాలని సూచించారు. ట్రాన్స్‌కో ఏఈ సతీశ్ మాట్లాడుతూ.. వర్షకాలంలో వర్షాల సమయంలో రైతులు ఎలాంటి మరమ్మతులు స్వయంగా చేయొద్దన్నారు. ఎలాంటి అవసరం ఉన్న ట్రాన్స్‌కో అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. టీ.మాందాపూర్ ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్ మాట్లాడుతూ.. పంట పొలాల్లో వేలాడుతున్న విద్యుత్ వైర్లను సరిచేయాలని కోరారు. ఆర్టీసీ అధికారి రమేశ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు ఫ్రీ బస్‌పాస్‌లు అందించడంతో బస్‌లు నడుపుతున్నట్లు తెలిపారు. అన్ని గ్రామాలకు ఒకే సమయంలో బస్ నడపడం ఇబ్బందిగా మారిందన్నారు. ఐకేపీ ఏపీఎం లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ లచ్చయ్య, హెల్త్ సూపర్‌వైజర్ రిజ్వాన్, సోషల్‌వెల్ఫేర్ అధికారి శివరామ్ తదితరులు తమ నివేదికలు అందించారు. ఎంపీటీసీలకు సర్వసభ్య సమావేశం సమాచారం అందించకుండా తన సంతకం వారే పెట్టుకున్నారని కొర్విపల్లి ఎంపీటీసీ జయలక్ష్మి తెలిపారు.

హాజరుకాని అధికారులు వీరే...

చిన్నశంకరంపేట తహసీల్దార్, విద్యాధికారి, ఈజీఎస్, పీఆర్, ఆర్అండ్‌బీ, ఫారెస్ట్, ఎక్సైజ్ అధికారులతో పాటు మండలంలోని 29 గ్రామ సర్పంచ్‌లకు మిర్జాపల్లి, వెంకట్రావుపల్లి సర్పంచ్‌లు మాత్రమే హాజరయ్యారు. గత సమావేశానికి కూడా సర్పంచ్‌లు హాజరుకాలేదు.

తోటల పెంపకానికి దరఖాస్తులు చేసుకోవాలి

చిలప్‌చెడ్(నర్సాపూర్): ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద 2023 – 24 సంవత్సరానికి పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి ఉండి, అర్హులైన రైతులు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని ఏపీఓ శ్యాంకుమార్ అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్న కారు రైతులు, ఐదెకరాల లోపు ఉన్న పట్టాదారులు అయి ఉండి, బోరుబావితో పాటు విద్యుత్ సౌకర్యం, ఉపాధి హామీ జాబ్‌కార్డు ఉన్న రైతులు అర్హులన్నారు. పలు రకాల పండ్ల తోటల పెంపకంపై ఆసక్తి ఉన్న రైతులకు ఈజీఎస్ పథకం ద్వారా తోట పెంచుకోవడానికి గుంతలు తీసేందుకు, మొక్కలు నాటేందుకు, మొక్కకు ఊత కర్ర కట్టడానికి, మొక్క కొనుగోలుకు, ఎరువులకు, ప్రతీ నెల పర్యవేక్షణకు 1 నుంచి 3 సంవత్సరాలకు అయ్యే యాజమాన్యం ఖర్చులను వందశాతం ఉపాధి హామీ పథకం నుంచి చెల్లిస్తారన్నారు. దరఖాస్తు చేసుకోవాలనుకునే రైతులు పట్టాపుస్తకం, బ్యాంకు అకౌంట్ బుక్, ఆధార్ కార్డు, ఉపాధి జాబ్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్‌లతో పాటు, 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు, గ్రామ పంచాయతీ తీర్మానం తీసుకొని కార్యదర్శి, ఏఈఓకు గానీ, ఏపీఓకు గానీ సమర్పించాలన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



అల్లాదుర్గం(మెదక్): తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న టీపీయూఎస్ నాయకులు

అల్లాదుర్గం(మెదక్): ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని టీపీయూఎస్ జిల్లా కార్యవర్గ సభ్యుడు నరేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం తపస్ రాష్ట్ర శాఖ పిర్యాదు మేరకు అల్లాదుర్గం తహసీల్దార్ తులసీరాంకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గురుచరణం, శ్రీనివాస్‌రావు, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘం(టీపీయూఎస్) ఆధ్వర్యంలో ఇన్‌చార్జ్ తహసీల్దార్ కిషోర్‌కు వినతిపత్రం అందజేశారు. ఆగస్టు 19న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మండల టీపీయూఎస్ అధ్యక్షుడు ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి భాస్కర్, ఎస్టీటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశం వెల్దుర్తి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో టీపీయూఎస్ మండల ప్రధాన కార్యదర్శి అనిల్, జిల్లా నాయకుడు రాములు పాల్గొన్నారు.

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రంలో తహసీల్దార్ లక్ష్మణ్‌బాబుకు వినతిపత్రం అందించిన వారిలో తపస్ పాపన్నపేట మండల ప్రధాన కార్యదర్శి నరేందర్, రాజశేఖర్, శివలింగాగౌడ్, శ్యామ్ కుమార్, మనోహర్, శ్రీనివాస్‌రెడ్డి, వీరేశం, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించిన వారిలో తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, సంఘం మండలాధ్యక్షుడు వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి లత, తదితరులు ఉన్నారు.

వర్షానికి కూలిన ఇళ్లు



శివ్వంపేట(నర్సాపూర్): పోతులబోగూడలో కూలిన ఇల్లు



మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలో వర్షానికి కూలిన ఇల్లు



మెదక్ మున్సిపాలిటీ: నేలకొరిగిన చెట్టు

మెదక్ మున్సిపాలిటీ: రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి పట్టణంలో పలుచోట్ల ఇల్లు కులడంతో పాటు భారీ చెట్టు నేలకు కూలింది. నవాబుపేట్ 14 వార్డ్‌లో రహ్మత్ అలీ, అమతి ఇల్లు కూలిపోయింది. అలాగే పట్టణంలో చెట్టు పడిపోవడంతో అమతి ఇట్టిపై కరెంట్ స్తంభం విరిగి పడింది.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం వరకు 28.4 ఎం.ఎంల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

టేక్మాల్(మెదక్): కురుస్తున్న వర్షాలకు టేక్మాల్ మండలంలోని పల్వంచలో కంది చిన్న దుర్గయ్య ఇల్లు కూలిపోయింది. ఇల్లు కూలడంతో ఇంటిలో పూర్తిగా వర్షపునీరు చేరింది. దీంతో ఇంటిలో ఉండలేని దుస్థితి నెలకొన్నది. కూలిన ఇంటిని గ్రామ సర్పంచ్ శివకుమార్, కార్యదర్శి అశోక్‌లు వెళ్లి పరిశీలించారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందేలా చూస్తామని తెలిపారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 29 ఇళ్లు పాక్షికంగా, మరో 4 ఇళ్లు పూర్తిగా కూలిపోయాయి. ప్రభుత్వం స్పందించి ఆర్థిక సాయం అందించాలని బాధితులు కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **మణిపూర్ ఘటనకు నిరసగా ర్యాలీ**

వెల్దుర్తి(తూప్రాన్): మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న హింసాకాండను నిరసిస్తూ మండలంలోని ఉప్పులింగాపూర్ గ్రామంలో సోమవారం రాత్రి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో చంద్రం, శ్రీనివాస్, ప్రేమ్‌దాస్, వసీం, అహ్మద్, మహిపాల్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

◆ **మండలంలో పర్యటన**

అల్లాదుర్గం(మెదక్): మండలంలోని అప్పాజీపల్లి గ్రామంలో మంగళవారం మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ కూతురు త్రిష పర్యటించారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ మహిళలు, యువకులు, వృద్ధులను పలకరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బల్‌రాం, నాయకులు సదానందం, మహేశ్, రవి, సాయిలు, బేతయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ **ఉచిత బస్సు పాస్‌ల అందజేత**

మనోహరాబాద్(తూప్రాన్): రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి సహకారంతో ఆర్టీసీ అధికారులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంగళవారం ఉచిత బస్సు పాస్‌లను అందజేశారు. హెచ్ఎం వెంకటస్వామి, ఆర్టీసీ అధికారి నర్సింలు తెలిపారు.

◆ **బాలల హక్కులు పరిరక్షించాలి**

పాపన్నపేట(మెదక్): బాలల హక్కులు పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉన్నదని షీ టీం ఏఎస్ఐ రుక్సాన అన్నారు. మంగళవారం మండలంలోని చీకోడ్ – లింగాయపల్లి ఉన్నత పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం సుశీల, ఉపాధ్యాయులు, షీ టీం, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

◆ **రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యం**

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధనే లక్ష్యంగా పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో కొనసాగుతున్న దీక్షలు మంగళవారానికి 121 రోజులకు చేరుకున్నాయి. ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని వారు హెచ్చరించారు.

◆ **సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి**

కౌడిపల్లి(నర్సాపూర్): సీజనల్ వ్యాధులపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎంఎల్‌హెచ్‌పీ (మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్) రవలి తెలిపారు. మంగళవారం మండలంలోని భుజిరంపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వాతావరణ మార్పు, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. శుభ్రమైన నీరు, వేడిచేసిన నీటిని తాగాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మహాపుజొద్దీన్, ఉపాధ్యాయులు, ఆశవర్కర్ పాల్గొన్నారు.

◆ **హరితహారం గుంతల పరిశీలన**

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సలాబాత్‌పూర్‌లో హరితహారం గుంతలు తీసే పనులను ఈసీ ప్రేంకుమార్ మంగళవారం పరిశీలించారు. వర్షాలు సమృద్ధిగా కురుస్తుండటంతో అన్ని గ్రామాల్లో హరితహారం మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీఏ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

◆ **స్పాట్ అడ్మిషన్లు**

చేగుంట(తూప్రాన్): మండలంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 28న స్పాట్ అడ్మిషన్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ చక్రవర్తి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో మొదటి సంవత్సరంలో మిగిలిన సీట్లకు 26, 27న దరఖాస్తుల స్వీకరణ, 28న స్పాట్ అడ్మిషన్ ఉంటుందన్నారు. విద్యార్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లతో స్పాట్ అడ్మిషన్‌కు హాజరుకావాలని సూచించారు.

◆ **వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన**

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండలంలోని రామంతాపూర్‌తండా ప్రాథమిక పాఠశాలలో జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన హ్యాండ్ వాష్ లిక్విడ్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నవీన్‌కుమార్, ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ, జీఎంఆర్ సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, వాలంటీర్లు పాల్గొన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
కె. లక్ష్మణ్
9502735264